# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం　తెలుగు దిన పత్రిక

సంపుటి : 01　సంచిక : 62　ప్రకాశం, సోమవారం 01- 12 - 2025　పేజిలు : 4　వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.


సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కీలక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు


**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా..** ప్రకాశం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్., ఆదేశాల మేరకు, ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా మద్దిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్లకమ్మ రిజర్వాయర్ పరిసర ప్రాంతాలు మరియు వెంకటేశ్వర స్వామి గుడి వద్ద మద్దిపాడు ఎస్ఐ వెంకట సూర్య, ఆర్ఎస్ఐ తిరుపతిస్వామి,డాగ్ స్క్వాడ్ (పేలుడు పదార్థాలు గుర్తించి మాగ్గీ జగిలాం) మరియు బాంబ్ డిస్పోజల్ టీం సభ్యులు మరియు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు.

గుండ్లకమ్మ రిజర్వాయర్ చుట్టుపక్కల ఉన్న అన్ని ప్రవేశ మార్గాలు, డ్యామ్ పైభాగం, ఉద్యానవనం ప్రదేశాలను డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను గుర్తించే ప్రత్యేక జగిలాంతో సహా బాంబ్ డిస్పోజల్ టీమ్ ప్రతి మూలను పరిశీలించారు. ప్రజలు తరచూ సందర్శించే ప్రదేశమై ఉండటంతో ముందస్తు చర్యలు తీసుకున్నారు. అలాగే, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో వచ్చే వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు మరియు దేవస్థాన పరిసరాల్లోనూ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఆలయ చుట్టుపక్కల ఉన్న ఏరియాలు వరకు డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించారు.పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు కోరారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా వాహనాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని లేదా డయల్ 112 కాల్ చేయాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు కాపాడేందుకు, నేర నియంత్రణ చర్యలను మరింత పటిష్టం చేసేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ప్రజల భద్రతే తమ ప్రధాన ప్రాధాన్యమన్నారు.....



















**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....**

7 బ్లాక్ లో అన్న రాంబాబు కోటి సంతకాలు కార్యక్రమం అన్నా రాంబాబు. వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా.జంకె వెంకట రెడ్డి.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా,ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ.కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని,7 వ బ్లాక్ లో గొల్లగడ్డ పెద్ద మసీదు కంభం సెంటర్ నందు మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు. కోటి సంతకాల ప్రజా ఉద్యమం. ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమం భాగంగా ప్రజా ఉద్యమం,లో కోటి మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అన్నా రాంబాబు. 7 వ బ్లాక్ ఇంచార్జ్, కొత్త కృష్ణ, అధ్యక్షులు ఆకుల ప్రసాద్, టౌన్ అధ్యక్షులు షైక్ సలీమ్, గోలమారి శ్రీనివాసరెడ్డి, సత్యం రెడ్డి, బాపన్ రెడ్డి, బాలామురళీకృష్ణ,పిల్ప్ యాదవ్, సిరజ్, కరీముల్లా,చాటకొండ చంద్ర, నాగరాజు, షాంశీర్ అలీ బేగ్, బద్రీనాథ్, ముక్తారెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.....

# దిత్వా తుపాను ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**దిత్వా తుపాను తీవ్రత నేపథ్యంలో కావలి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సూచించారు. వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికలను గమనించి అవసరమైన భద్రతా చర్యలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లాకు రెడ్ అలెర్ట్ %–% వాతావరణ శాఖ హెచ్చరిక..

దిత్వా తుపాన్ ప్రభావం పెరగడంతో నెల్లూరు జిల్లాకు రెడ్ అలెర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. భారీవర్షాలు, ఈదురుగాలులు నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో ప్రజలు తప్పనిసరిగా ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు. తుపాను పరిస్థితిపై నిరంతర సమీక్ష %–% ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి దిత్వా తుపాను ప్రభావాన్ని చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. తుపాను సమయంలో అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్, విద్యుత్, నీటి పారుదల, వ్యవసాయ, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలనే ఆదేశాలు ఆయన చేశారు.

అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు

దిత్వా తుపాను కారణంగా ఏర్పడే ఏ అత్యవసర పరిస్థితినైనా వెంటనే పరిష్కరించేలా అన్ని శాఖలు రెడీగా ఉండాలని సూచించారు. ప్రమాద ప్రాంతాల్లో రక్షణ బృందాలను ముందస్తుగా మోహరించాలని పేర్కొన్నారు.

ప్రాణ నష్టం నివారణకు ముందస్తు చర్యలు

ప్రజల ప్రాణ నష్టం జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా రోడ్ల వద్ద, విద్యుత్ లైన్ల వద్ద ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మత్స్యకారులకు హెచ్చరిక %–% వేటకు వెళ్లొద్దని సూచన..

తుపాను తీవ్రత దృష్ట్యా మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా సురక్షితంగా ఉండాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రత్యేకంగా సూచించారు..

పార్టీ నాయకులు%–%కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి..

తుపాను సమయంలో కావలి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సహాయం చేయాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశించారు. అవసరమైన చోట ప్రజలకు సమాచారం, సాయం అందించేలా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

# ఈ వైపున రాకపోకలు ఎలా..



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** కందుకూరు నుంచి టిడిక్కో వెళ్లే రహాధారి కొద్దిపాటీ వర్షానికి గుంతలలో నీరు నిల్వ ఉండి వాహనాలు రాకపోకలను చేయాలంటే తీవ్రఇక్కట్లకుగురీవుతున్నారు. ప్రతి నిత్యం ఈ వైపున కొండి కందుకూరు, గడ్డం వారి కష్టాలు, తదితర ప్రాంతాలకు ప్రజలు నిత్యం వివిధ పనులు నిమిత్తము రాకపోకలు చేస్తుంటారు. ఇంత నిత్యం రద్దీగా ఉండే రహదారికి మరమ్మతులను చేపట్టాలని ఆలోచన అధికారులు రాకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు రాదారికి మరమ్మతుల పనులను చేపట్టి వాహనాలు రాకపోకలు చేసే విధంగా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఒక్క రోజు సెలవు పెడితే లాంగ్ ట్రిప్ ప్లాన్ చేయొచ్చు

నవంబర్ నెల ముగిసింది. డిసెంబర్ నెల వచ్చేసింది.. అదిగో, ఇదిగో అనేలోపు కొత్త సంవత్సరం వచ్చేస్తుంది. కొత్త ఏడాది, కొత్త రెజల్యూషన్స్.. కొత్త లక్ష్యాలు, కొత్త ఆశయాలతో సందడి చేయాలని ఇప్పటి నుంచే అందరూ ప్లాన్ చేస్తూ ఉంటారు. ఇక డిసెంబర్ నెల వచ్చిందంటే చాలు అందరిలోనూ ఎక్కడ లేని హుషారు వచ్చేస్తుంది. ఉద్యోగులు అయితే ఏడాది పొడవునా దాచి ఉంచుకున్న లీవ్స్ వాడేయడానికి ప్లాన్ చేస్తుంటారు. విద్యార్థులు అయితే చలికాలాన్ని ఎంజాయ్ చేస్తూ న్యూ ఇయర్ కోసం వెయిట్ చేస్తూ ఉంటారు. విద్యార్థులు, ఉద్యోగులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతి నెలా ఫాలో అయ్యే కామన్ పాయింట్ ఒకటుంది.. అదే సెలవులు.. డిసెంబర్ నెల వచ్చేయటంతో.. ఈ నెలలో ఎన్ని సెలవులు ఉన్నాయి.. ఎన్ని ఆప్షనల్ హాలీడేస్ ఉన్నాయనే సంగతిపై ఓ లుక్కేద్దాం. డిసెంబర్ నెలలో మొత్తం ఆరు రోజులు సెలవులు రానున్నాయి. వీటికి అదనంగా ఓ ఆప్షనల్ హాలీడే వచ్చే అవకాశం ఉంది.



# కందుకూరులో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో కందుకూరు మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ లోగో, ఆవిష్కరణ.,ఐడి, కార్డుల పంపిణీ కార్యక్రమం అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సలాం నేతృత్వంలో, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా అట్టహాసంగా ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ మొబైల్ టెక్నీషియన్ను ఆమోదయోగ్యమైన ధరలతో, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. మొబైల్ రంగంలో నేడు విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని, ఫోర్ జి నుంచి ఫైవ్ జి టెన్ జి వరకు మొబైల్ సేవలు విస్తృతం కానున్నాయన్నారు . నేటి ఆధునిక ప్రపంచంలో మొబైల్ రంగం పాత్ర కీలకమని ఆయన తెలిపారు. కందుకూరు మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. కందుకూరులో రూముల అద్దెలు ఎక్కువగా ఉన్నాయని, నెల్లూరు తరహాలో స్ట్రీట్ బజార్ పెట్టి తక్కువ కిరాయికి రూములు అందించే ఆలోచన తనకుందని తెలిపారు.తనను తమ స్వంత సోదరునిగా భావించి గెలిపించిన కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఆయనకృతజ్ఞతలను తెలియజేశారు. తనకు ఎవరిపైనా కక్ష సాధింపు చర్యలు ఉండవని, ఎవరికి ఇబ్బంది కలిగించే ధోరణి తనది కాదని ఎ తెలిపారు .పట్టణంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు ఆయన వివరించారు.ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో తాను అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. మొబైల్ టెక్నీషియన్లు మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. అసోసియేషన్, పార్టీలకు అతీతంగా పనిచేయాలని, అసోసియేషన్ లో ఉన్న బాధ్యులు బిపిఎల్ కు దిగువన ఉన్నట్లయితే వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు., మొబైల్ టెక్నీషియన్లు వినియోగదారుల పట్ల మంచి స్నేహ పూర్వక వాతావరణంలో, సేవాభావంతో, వ్యవహరించాలనీ పట్నా ఎస్ఐ శివనాగరాజు అన్నారు. తమ దుకాణాలు ముందు ట్రాఫిక్కు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు.మొబైల్ టెక్నీషియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సలాం మాట్లాడుతూ, కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపడానికి నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంటిఏ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,ఎంటిఏ కందుకూరు అధ్యక్షులు రియాజ్, సెల్ వరల్డ్ బాధ్యులు శ్రీకాంత్, పలువురు మొబైల్ టెక్నీషియన్లు తదితరులు పాల్గొని ఆయనను ఘనంగా సత్కరించి. ఆయనపై ప్రేమతో పూల వర్షం కురిపించారు .అనంతరం ఎమ్మెల్యే మొబైల్ టెక్నీషియన్లకు ఐడి కార్డులను, టీ షర్టులను పంపిణీ చేశారు.

# కరాటే విద్యార్థులకు అభినందనలు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**69వ స్కూల్ గేమ్స్ కరాటే పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగిన ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈరోజు ఒంగోలు హైదర్ క్లబ్ ఆవరణలో సిద్ధార్థ కరాటే అకాడమీ ప్రధాన కార్యదర్శి ( కోచ్) నల్లూరి మోహన్రావు ఆధ్వర్యంలో అభినందనల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పి. యోగేంద్ర రెడ్డి మైనస్35 అండర్ 17 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. టి. యశ్వంత్ మైనస్ 40 అండర్ 17 విభాగంలో సిల్వర్. పి శ్రీనివాస్ మైనస్ 70 అండర్ 17 విభాగంలో సిల్వర్ .ఎం. నిఖిల్ సాయి మైనస్ 45 అండర్ 17 విభాగంలో సిల్వర్. వి శ్రావణ సంధ్య మైనస్ 45 అండర్ 14 విభాగములో బ్రాం జ్ మెటల్ కైవసం చేసుకుని ప్రకాశం జిల్లా సిద్ధార్థ కరాటే అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపారు వారికి సిద్ధార్థ కరాటే అకాడమీ అధ్యక్షులు మండవ మురళీకృష్ణ సిద్ధార్థ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గుండవరపు రాఘవ ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు సిద్ధార్థ కరాటే అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు సినీ నటులు దన్నారపు మస్తాన్రావు కరాటే కోచ్ వి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని కరాటే పోటీలలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సిద్ధార్థ కరెంట్ అసోసియేషన్ అకాడమీ ప్రధాన కార్యదర్శి నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో శిక్షణ పొంది రాజమండ్రిలో జరిగిన రాష్ట్ర కరాటే పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని మన జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు..

ఒ ప్రతిభ విద్యాసంస్థల విద్యార్థులు 69వ స్కూల్ గేమ్స్ కరాటే స్టేట్ పోటీలు ఈనెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు రాజమండ్రిలో జరిగినకరాటే పోటీలలో పాల్గొని వివిధ విభాగాలు ప్రతిభ చూపి మెడల్స్ గెలుపొందారు. కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ప్రతిభ విద్యాసంస్థలచైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ రామాంజనేయులు సీఈఓ జయ ప్రకాష్ నారాయణలు ఎం శ్రీమణికంఠ మైనస్ 45 అండర్ 19 విభాగంలోనూ ఎన్. ఆనంద్ కుమార్ మైనస్ 58 అండర్ 17 విభాగంలోనూ బి సంతోష్ మైనస్ 66 అండర్ 19 విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కాలేజీ విద్యార్థులు మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం ప్రకాశం జిల్లా కరాటే అసోసియేషన్ సీనియర్ కోచ్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగింది.

# ఏపీ హెచ్ఎంఏ 75 వసంతాల వేడుకలు ..డాక్టర్ కంచర్ల శ్రీకాంత్





**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**జిల్లాలో ఏపీ హెచ్ఎంఏ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం 75 వసంతాల ప్రారంభ వేడుకను ఆదివారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలను వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన జరిగిన మాట్లాడుతూఉపాధ్యాయులు అడుగుతున్న పలు అంశాలపై ఇప్పటికే రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా ఉన్నారని అన్నారు. విద్యావ్యవస్థలో యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో అద్భుతంగా ముందుకు సాగుతుందని అన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# దిత్వా తుఫాను ప్రజలు జాగ్రత్తగా ఉండాలి, ఇంటూరి నాగేశ్వరావు సూచనలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,దిత్వా తుఫాను తీవ్రత మరింత పెరిగిందనీ ఎం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు అన్నారు.వాతావరణశాఖ నెల్లూరు జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లుగానే, కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం నుంచి జల్లులు కురుస్తున్నాయి. ఈ రాత్రి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణం ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి. అవసర%శీ% ఉంటే ఇళ్లలో నుంచి బయటికి రావద్దు. అధికారులందరూ మరింత అప్రమత్తంగా ఉండి, సమన్వయంతో పని చేయాలి. మున్సిపల్, పోలీసు, విద్యుత్ శాఖల సిబ్బంది రాత్రింబవళ్లు అలర్ట్ గా ఉండాలి. తుఫాను ప్రభావం తగ్గేదాకా ప్రజలకు అందుబాటులో ఉండాలి. అత్యవసర సేవలకు అంతరాయం లేకుండా చూడడంతోపాటు నిత్యవసర వస్తువులన్నీ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవసరమైన సందర్భంలో తోడుగా ఉండాలని, ఇబ్బందికర పరిస్థితులు ఉన్నచోట్ల సహాయక చర్యలలో పాల్గొనాలని . పేర్కొన్నారు.


# దిత్వా తుఫాన్‌పై సిద్ధంగా ఉన్న అధికారులు: కలెక్టర్ రాజబాబు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి**,దిత్వా తుఫాన్ నేపథ్యంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజబాబు విలేకరుల సమావేశం ఆదివారం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు జిల్లాకు చేరుకున్నాయని చెప్పారు. గతంలో మొంథా తుఫాను అధికారుల సహాయంతో సమర్ధవంతంగా జిల్లాలోని మండలాలలో ప్రత్యేక అధికారులనునియమించామని చెప్పారు .జిల్లాలో 14 మండలాలలో తుఫాన్ ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ప్రత్యేక అధికారులనునియమించామని వెల్లడించారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, వరి కోతను తాత్కాలికంగానిలిపివేయాలని సూచించారు. ప్రజలు అవసరం లేని ప్రయాణాలను రెండురోజులు తగ్గించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ కృషి చెయ్యాలి..

## ఏఐసీసీపరిశీలకులుహాసన్ మౌలానా





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ఏఐసీసీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కందుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గౌస్ మొహిద్దిన్ , నెల్లూరు పార్లమెంట్ ఏపీసి సిమెంబర్ చింతర బోయిన నరేష్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎం కాలేజీలో సంఘటన్ సృజనా అభయన్ కార్యక్రమంఆదివారంజరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు తమిళనాడు వెలచేరి శాసనసభ సభ్యులు హసన్ మౌలానా , నెల్లూరు జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి విశిష్ట అతిథిగా ఏపీసీసీ స్పోర్ట్స్ అండ్ చైర్మన్ పరిశీలకుడు జి.వి.వియస్ కమలాకర్ రావు, ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి సమన్వయకర్త పంట శ్రీనివాసులు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సమన్వయకర్త ఎం బుల్లిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని కందుకూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో పార్టీ నేతల నుంచి సలహాలు, సూచనలను తీసుకున్న అనంతరం ప్రణాళికాబద్ధంగా ప్రజల్లోకి ఎలా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలో దిశా నిర్దేశం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ సమావేశ%శీ% లోరాష్ట్ర పార్టీ నాయకులు, కందుకూరు నియోజకవర్గం, మండల కమిటీలు, పట్టణ, వివిధ మండలాలకు పరిశీలకంగా నియమింపబడిన నాయకులు ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని విజయవంతం చేశారు.

# యథావిధిగానే పింఛన్లు

గరుగుబిల్లి, నవంబరు30: జిల్లాలో లబ్ధిదారులందరికీ ఈనెలలో యాథావిధిగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించనున్నారు. 15 మండలాలు, మూడు అర్బన్‌ల పరిధిలో 1,39,588 మందికి సోమవారం పింఛన్లు అందజేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వాటికి సంబంధించి రూ. 59.49 కోట్లు సచివాలయాలకు కేటాయించారు. ఇదిలా ఉండగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నకిలీ ధ్రువీకరణ పత్రాలతో దివ్యాంగ పింఛన్లు పొందిన వారికి రీవెరిఫికేషన్ కొనసాగుతోంది. జిల్లాలోని ప్రధాన ఆసుపత్రుల్లో చేపడుతున్న సదరం శిబిరానికి వారిని రిఫర్ చేశారు. పార్వతీపురం, కురుపాం, సీతంపేట, విజయనగరం, పాలకొండ, సాలూరు, తదితర ఆసుపత్రులకు సుమారు

3లో

## సీనియర్ అకౌంటెంట్గా జిల్లా ఖజానా ఆఫీసుకి ప్రమోషన్ మీద వెళ్లిన సీనియర్ అకౌంటెంట్ ఎస్ వి రంగయ్య కి మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం



**క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా..,**
సీనియర్ అకౌంటెంట్గా జిల్లా ఖజానా ఆఫీసుకి ప్రమోషన్ మీద వెళ్లిన సీనియర్ అకౌంటెంట్ ఎస్ వి రంగయ్య కి మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం

కంభం.,...
పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ నుంచి మినిస్ట్రియల్ స్టాప్ ఆధ్వర్యంలోకంభం కార్యాలయం నుండి జూనియర్ అకౌంటెంట్ నుండి ప్రమోషన్ సీనియర్ అకౌంటెంట్గా జిల్లా ఖజానా ఆఫీస్ కి ప్రమోషన్ మీద వెళ్లిన సీనియర్ అకౌంటెంట్ శ్రీ ఎస్వీ రంగయ్య కి మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం చేయటం జరిగిందిఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రవీంద్రుడు సీనియర్ అసిస్టెంట్ మరియు కిషోర్ టైపిస్టు దూదేకుల ఖాదరవల్లి సీనియర్ అసిస్టెంట్ , జూనియర్ అసిస్టెంట్స్ జగన్మోహన్ రెడ్డి , కృపాకర్, ఆచారి, ప్రవీణ్ , ముని కుమార్, శివ నారాయణ, గిరిజ, సుహాసిని, అరుణకుమారి, ప్రసాద్ మరియు రికార్డ్ అసిస్టెన్స్ అయూబ్ ఖాన్, శివ శ్రీ నాయుడు పంచాయతీరాజ్ జిల్లా కౌన్సిలర్ వన్, ఏ పిజిఏ ఉపాధ్యక్షుడు, వజ్ర వెంకటేశ్వర్లు,భాస్కర్, రాఘవ ,కోటిరెడ్డి, మస్తాన్, చంద్రకళ, జయమ్మ, జహీరా, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు......

## నేడు ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** స్వర్గీయ ఒంగోలు ఎంపీమాగుంట సుబ్బరామిరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు లోని పీవిఆర్ గ్రౌండ్స్ లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి యువ నాయకులు మాగుంట నిఖిల్ రెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు, ఒంగోలు టౌన్ డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు , నగర కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు , పలువురు నాయకులు మాగుంట అభిమానులు ఉన్నారు.

# సమావేశాలలో నేలే దిక్కు

### కుర్చీలను ఏర్పాటు చేయరా..

### ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలి..



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,** అంగన్వాడి కార్యకర్తలు సెక్టార్, ప్రాజెక్టు సమావేశాలు జరిగే సమయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నేలపై కూర్చుని 12 రకాల రికార్డులను వ్రాస్తుంటారు. ప్రభుత్వం పలు రకాల సర్వే కార్యక్రమాలకు తమ సేవలను అందిస్తున్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం, ఎన్నికలు, పింఛన్లు తదితర వాటికి సకాలంలో అందిస్తున్న మన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు నానా అగచాట్లు పడుతున్నారు. వయస్సు పైబడిన ఉన్నవారు వారి బాధలు అన్నీ ఇన్ని కావు. సమావేశాలలో కుర్చీలను ఏర్పాటు చేయనందన్న షుగర్, బీపీ తదితర వ్యాధులు ఉన్నవారికి నరకయాతన పడుతున్నారు. ఐసిడిఎస్ శాఖలోని కార్యకర్తల పై ఇలా జరగడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నత శాఖ అధికారులు అంగన్వాడి కార్యకర్తలకు కుర్చీలను ఏర్పాటు చేసే దిశగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

---

1,863 మంది మొదటి విడతగా తనిఖీలకు హాజరయ్యారు. రెండో విడతలో మరో 611 మంది దివ్యాంగులకు ఆసుపత్రులకు వెళ్లనున్నారు. కాగా తనిఖీలు పూర్తి చేసుకున్న వారు సంబం?ధిత కార్యాలయాలకు ధ్రువీకరణ పత్రాలు పంపించలేదు. దీంతో ఈ నెలలోనూ లబ్ధిదారులందరికీ పింఛన్లు అందించనున్నారు. దీనిపై డీఆర్డీఏ పీడీ ఎం.సుధారాణిని వివరణ కోరగా.. ‘ జిల్లాలో దివ్యాంగ పింఛన్లు పొందుతున్న వారికి ఈ నెలలో యథావిధిగా పింఛన్ సొమ్ము అందుతుంది. కొందరు రీవెరిఫికేషన్కు వెళ్లారు.అయితే వీరి పూర్తి సమాచారం రావాల్సి ఉంది. ధ్రువీకరణ పత్రాలు, వైకల్య శాతం పునఃపరిశీలన కొనసాగుతుంది.

# కందుకూరు ప్రకాశం జిల్లా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ అభినందనలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**ప్రకాశం జిల్లాలో భాగమైన కందుకూరు నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం ప్రజల అభిలాషను, ఉద్యోగుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా నెల్లూరు జిల్లాలోకి విలీనం చేయడం వల్ల అందరూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం తెలిసిందే.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల నిర్ణయాన్ని గౌరవిస్తూ కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపిన సందర్భంగా, ఈ నిర్ణయం సాధనలో కీలకపాత్ర పోషించి ప్రజల అభిలాషను బలంగా ప్రతిపాదించిన ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్, కందుకూరు డివిజన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలనుతెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్. విజయభాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ మధుసూదన్ రావు, ట్రెజరర్ రమణయ్య, కార్యవర్గ సభ్యులు సాయి తేజ, శ్రీకాంత్, సింగయ్య మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. డిప్యూటీ జెడ్పి సీఈఓ బాలమ్మ



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**సింగరాయకొండ మండలం లోని పాకల, ఊళ్లపాలెం సముద్ర తీరన్ని డిప్యూటీ జెడ్పి సీఈఓ బాలమ్మ అధికారులతో కలిసి ఆదివారం పర్యవేక్షించారు. దిత్వా తుఫాన్ ప్రభావం తీర ప్రాంతాలపై ఉంటుందన్న సమాచారంతో ముంపు గ్రామాల ప్రజలను ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సింగరాయకొండ తాహసిల్దార్ రాజేష్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే ముందస్తు చర్యలలో భాగంగా అన్ని ఏర్పాట్లను చేశామని తెలిపారు. మోంత తుఫాను ఎదుర్కొన్నంత సమర్థవంతంగా దిత్వా తుఫాను ఎదుర్కొంటామని, ఏలాంటి ఆస్తినష్టం కాని ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంలో ఎంపీడీవో జయమణి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సనాతన ధర్మంలోని గొప్పదనాన్ని తెలియచెప్పాలి.

## చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య


**-శ్రీ సెల్ ఫోన్ టీవీలను అతిగా చూడడం అనర్థదాయకమని స్పష్టీకరణ**




**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**విద్యార్థులకుసనాతన ధర్మంలోని గొప్పదనాన్ని తెలియ చెప్పాలని వారు ధార్మిక మార్గంలో నడిచేలా చూడాలని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు.ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు సెల్ ఫోన్ టీవీలను ఎక్కువ సమయం చూడడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని జ్ఞాపకశక్తి కూడా దెబ్బతింటుందని ఆయన వివరించారు,రోజులో కొంత సమయాన్ని మాత్రమే టీవీ సెల్ ఫోన్ లను ఉపయోగించేందుకు ,. తల్లిదండ్రులు పిల్లలను అనుమతించాలని పవిత్ర చైతన్య సూచించారు,బాల విహార్ శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులలో బహుముఖ సంస్కారాలు నైపుణ్యాలు మరింత వృద్ధి చెందుతాయని వెల్లడించారు. ప్రతి ఆదివారం క్రొత్త విషయాలను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు.. చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థులతో పాటు వారితల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణ తరగతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి.. ధర్మకర్తల మండలి ప్రతినిధులు .. చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పర్యవేక్షించారు.

## శ్రీసువర్చల ఆంజనేయస్వామి కళ్యాణం





**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**
పట్టణంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సహిత శ్రీ జనార్ధన స్వామి ఆలయంలో హనుమాన్ గురుస్వామి హనుమద్ ప్రసాద్ గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో ఆదివారం జరిగింది. ఆలయ అర్చకులు కిషోర్ స్వామి శాస్త్రోక్తంగా కన్నుల పండుగ గా, ఎంతో వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కీర్తిశేషులు కనమర్లపూడి సుబ్బారావు ధర్మపత్ని వరలక్ష్మి వారి కుమారుడు రవిశంకర్ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. అంతకుముందు ఆలయంలో ఉన్న వాలాగ్రా హనుమాన్ కి హనుమాన్ దీక్షాపరులు సామూహికంగా అభిషేకం, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు హనుమంతరావు, కొత్తపల్లి సురేష్, పెద్దారావు, గడిపూడి ప్రసాద్, చక్కా వెంకట కేశవరావు, మాధవరావు, హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు.

## ఆవాస్ యోజనకు ముగిసిన గడువు



గరుగుబిల్లి, నవంబరు 30: ప్రధానమంత్రి ఆవాస్ గ్రామీణ యోజన పథకానికి ఆదివారంతో గడువు ముగిసింది. 15 మండలాల పరిధిలో 28,533 మంది గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కాగా గ్రామీణ ప్రాంతాల్లో నివాస స్థలం ఉన్నా, లేకపోయినా ఇళ్ల నిర్మాణాలకు ప్రత్యేక సర్వేను నిర్వహించారు. ముందుగా గ్రామస్థాయిలో నివాసాలకు సర్వే చేపట్టారు. ఆ తర్వాత లబ్ధిదారునికి జియోట్యాగింగ్ నిర్వహించారు. దీనిపై గృహ నిర్మాణశాఖ ఈఈ వై.సోమేశ్వరరావును వివరణ కోరగా.. ‘ గత నెల రోజులుగా గ్రామాలవారీగా పీఎం ఆవాస్ యోజన పథకానికి అర్హులైన వారి వివరాలు సేకరించాం. వాటి వివరాలను ఆన్లైన్లో పొందుపర్చాం. ప్రత్యేక బృందాలు గ్రామస్థాయిలో సర్వే నిర్వహించి నివేదికలు అందించారు. వాటిని ఉన్నతాధికారులకు పంపిస్తాం. తదుపరి ఆదేశాల మేరకు పంచాయతీలవారీగా జాబితాలు విడుదల చేస్తాం. గృహ నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిధులు కేటాయిస్తాయి. ’ అని తెలిపారు.

# సినిమా



## ఓటీటీలోకి రష్మిక లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ.

బ్యాక్ టు బ్యాక్ సూపర్ హిట్ సినిమాలతో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారిపోయింది నేషనల్ క్రష్ రష్మిక మందన్నా. ప్రస్తుతం ఆమె స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు లేడీ ఓరియంటెడ్ మూవీస్ తోనూ మెప్పిస్తోంది. అలా రష్మిక నటించిన లేటెస్ట్ లేడీ ఓరియంటెడ్ మూవీ' ది గర్ల్ ఫ్రెండ్'. అందాల రాక్షసి సినిమాతో హీరోగా మెప్పించి, చిలసౌ సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాను తెరకెక్కించడం విశేషం. దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి రష్మికకు జోడీగా నటించాడు. నవంబర్ 07న థియేటర్లలో విడుదలైన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. అంచనాలకు మించి కలెక్షన్లు రాబట్టింది. పరిమిత బడ్జెట్ తో తెరకెక్కి రూ. 28 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించింది. టాక్సిక్ బాయ్ ఫ్రెండ్స్ ఉన్న అమ్మాయిలు పర్సనల్‌గా.. ప్రొఫెషనల్‌గా ఎలా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని ఈ సినిమాలో చక్కగా చూపించారు డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్. దీంతో చాలా మంది అమ్మాయిలు ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓన్ చేసుకున్నారు.థియేటర్లలో సూపర్ హిట్ గా నిలిచిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో రష్మిక సినిమా స్ట్రీమింగ్ పై అధికారిక ప్రకటన వెలువడింది. డిసెంబర్ 05 నుంచి ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓటీటీ స్ట్రీమింగ్ కు తీసుకొస్తున్నట్లు నెట్ ఫ్లిక్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. కాగా థియేట్రికల్ నెలరోజులు కాకముందే ది గర్ల్‌ఫ్రెండ్ ఓటీటీలోకి వస్తుండడం విశేషం.





## ఇష్టమని పిస్తా పప్పు ఇలా తిన్నారంటే..


కొంత మందికి పిస్తా పప్పు విషయంలో కొన్ని అపోహలు ఉంటాయి. వీటిని తినడం వల్ల బరువు పెరుగుతారని అనుకుంటారు. అందుకే పిస్తాపప్పులు తీసుకోవడానికి ఇష్టపడరు. కానీ ఆరోగ్య నిపుణులు మాత్రం రోజులో మితంగా పిస్తా పప్పు తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అంటున్నారు. కాబట్టి రోజుకు ఎన్ని పిస్తాపప్పులు తినాలి? ఏ సమయంలో తినాలి? వంటి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం..పిస్తాపప్పులు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

డ్రై ఫ్రూట్స్ కోవకు చెందిన పిస్తాపప్పులో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాకుండా అధిక ఫైబర్, ప్రోటీన్లు కూడా సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా ఇతర ఆహారాలను మితంగా తినేలా చేస్తుంది. ఇవి ఆరోగ్యకరంగా బరువును నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. అంతేకాదు, పిస్తాపప్పులు మోనోశాచురేటెడ్ కొవ్వు ఆమ్లాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరంలోని వాపు సమస్యను తొలగించడంలో సహాయపడుతుంది.

పిస్తాపప్పులను అధికంగా తీసుకోవడం వల్ల కలిగే సమస్యలు ఇవే..

సాధారణంగా పిస్తాపప్పులను క్రమం తప్పకుండా తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. కానీ ఆరోగ్య నిపుణులు వాటిని ఎక్కువగా తినకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే వీటిని ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ప్రతి ఉదయం ఐదు నుంచి ఏడు పిస్తాపప్పులు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అయితే 7 అంత కంటే ఎక్కువ పిస్తాపప్పులు తినడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ముఖ్యంగా దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడేవారు పిస్తాపప్పుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ఎప్పుడు తినడం మంచిది?

సాధారణంగా పిస్తాపప్పులు రుచికి భలేగా ఉంటాయి. అందుకే కొందరు అపరిమితంగా తీసుకుంటారు. కానీ వాటిని మితంగా తినడమే ఎల్లప్పుడూ ఆరోగ్యానికి మంచిది. ముఖ్యంగా ఉదయం వేళల్లో పిస్తాపప్పులు తినడం మంచిది. మధ్యాహ్నం లేదా సాయంత్రం తినడం కంటే ఉదయం వాటిని తినడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి.



## 7 రోజుల పాటు సోషల్ మీడియాకు దూరంగా ఉంటే ఏమౌతుందో తెలుసా..?

నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా మన దైనందిన జీవితంలో ఒక భాగంగా మారింది. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు దాదాపుగా అందరూ తమ మొబైల్ స్క్రీన్లలో మునిగిపోతుంటారు.. కొన్నిసార్లు రీల్స్ చూడటం, కొన్నిసార్లు పోస్ట్‌లను లైక్ చేయడం, మరికొన్నిసార్లు మనకు తెలియకుండా స్క్రోల్ చేయడం చేస్తుంటాం. సోషల్ మీడియా మనకు మనశ్శాంతిని కలిగిస్తుందని ఎంతగా భావిస్తున్నామో, అధిక వినియోగం మన మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని తెలిస్తే మీరు షాక్ అవుతారు.ఇటీవల ప్రచురితమైన ఒక అధ్యయనంలో సోషల్ మీడియాలో అలవాటుపై ఆందోళన వ్యక్తం చేసింది. సోషల్ మీడియాకు కేవలం ఏడు రోజులు దూరంగా ఉండటం వల్ల యువతలో డిప్రెషన్ లక్షణాలు 24 శాతం తగ్గాయని ఈ అధ్యయనం కనుగొంది. ఇంకా, ఆందోళన 16.1 శాతం తగ్గింది. నిద్రలేమి వంటి నిద్ర రుగ్మతలు దాదాపు 14.5 శాతం మెరుగుపడ్డాయి. కాబట్టి, సోషల్ మీడియా మిమ్మల్ని అలసిపోయేలా చేస్తుందని, మీ నిద్రను ప్రభావితం చేస్తుందని మీరు భావిస్తే, మీరు ఖచ్చితంగా 7 రోజుల సోషల్ మీడియా డిటాక్స్‌ను ట్రై చేయండి.. మీ మానసిక ఆరోగ్యానికి గణనీయమైన తేడాను కలిగించే దశలవారీ 7 రోజుల సోషల్ మీడియా డిటాక్స్ ప్లాన్ ఏంటో ఇక్కడ చూద్దాం..

7-రోజుల సోషల్ మీడియా డీటాక్స్ ప్లాన్:1. 1వ రోజు - స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోండి. సోషల్ మీడియా నుండి మీరు ఎందుకు విరామం తీసుకోవాలనుకుంటున్నారో మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవడం ద్వారా ప్రారంభించండి. కొంత సమయం తీసుకొని, డీటాక్స్ ద్వారా మీరు ఏం సాధించాలనుకుంటున్నారో కాగితంపై రాయండి. అంటే పెరిగిన ఏకాగ్రత, మెరుగైన నిద్ర, తగ్గిన ఒత్తిడి మొదలైనవి. మీ లక్ష్యాన్ని రాయడం వల్ల మీ మనస్సు స్వయంచాలకంగా డీటాక్స్ కోసం సిద్ధం అవుతుంది.

2. 2వ రోజు - నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయండి. సోషల్ మీడియా నోటిఫికేషన్‌ల వల్ల మన మొబైల్ ఫోన్‌లను పదే పదే తీయవలసి వస్తుంది. ఈ రోజున అన్ని సోషల్ మీడియా యాప్‌ల కోసం నోటిఫికేషన్‌లను ఆఫ్ చేయండి. వీలైతే, మీ హోమ్ స్క్రీన్ నుండి యాప్‌లను తీసివేసి, వాటిని తెరవవలసిన అవసరాన్ని తగ్గించడానికి ఫోల్డర్‌లలో ఉంచండి.

3. 3వ రోజు - ఆరోగ్యకరమైన అలవాట్లను చేర్చుకోండి. మీరు ఫోన్ స్క్రోలింగ్ చేస్తూ గడిపిన సమయాన్ని సానుకూల అలవాట్లను అలవర్చుకోవడానికి ఉపయోగించుకోండి. పుస్తకం చదవడం, కొంత వ్యాయామం చేయడం, వంట చేయడం లేదా ఒక అభిరుచిని కొనసాగించడం వంటివి చేయండి. క్రమంగా, మీ మనస్సు స్క్రోలింగ్ నుండి దూరంగా వెళ్లి ఈ ఆరోగ్యకరమైన కార్యకలాపాలను అభినందించడం ప్రారంభిస్తుంది.

4. 4వ రోజు - మీ ఆఫ్‌లైన్ జీవితంతో కనెక్ట్ అవ్వండి. ఈ రోజున వీలైనంత వరకు స్క్రీన్‌లకు దూరంగా ఉండండి. కొద్ది దూరం వెళ్లండి. పార్కులో కూర్చోండి. మొబైల్ ఫోన్ లేకుండా తినండి.

## ధోని ఇలాకాలో కోహ్లీ ధమాకా..

రాంచీ ఇది టీమిండియా మాజీ కెప్టెన్, లెజెండరీ ఆటగాడు ఎంఎస్ ధోని సొంత నగరం. ఈ నగరం పేరు చెప్పగానే అభిమానులకు ముందుగా ధోని గుర్తుకొస్తాడు. అయితే సౌతాఫ్రికాతో ఇక్కడ జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో, ధోని ప్రాంతంలో విరాట్ కోహ్లీ తన బ్యాట్‌తో అద్భుతమైన ధమాకా సృష్టించాడు. మ్యాచ్‌కు రెండు రోజుల ముందు కోహ్లీ, తన ఆప్తమిత్రుడు ధోని ఇంటికి వెళ్లి కలిశారు. వారిద్దరి చర్చలు రహస్యమైనప్పటికీ, ఆ మీటింగ్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఆ ఉత్సాహం రెండు రోజుల తర్వాత కోహ్లీ బ్యాట్ నుంచి సెంచరీ రూపంలో బయటకు వచ్చింది. ధోని సిటీలో కోహ్లీ సెంచరీ సాధించి, ఏకంగా పలు రికార్డులను బద్దలు కొట్టడం విశేషం.రాంచీలోని స్టేడియంలో ఆదివారం (నవంబర్ 30) జరిగిన ఈ వన్డే సిరీస్ మొదటి మ్యాచ్‌లో, కోహ్లీ 38వ ఓవర్‌లో 102 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీ కేవలం పరుగుల లెక్క మాత్రమే కాదు, అది పలు రికార్డుల సమాహారం.

52వ వన్డే సెంచరీ: ఇది విరాట్ కోహ్లీ వన్డే కెరీర్‌లో 52వ సెంచరీ. దీని ద్వారా ఒకే ఫార్మాట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ (టెస్ట్‌లో 51 సెంచరీలు) రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు.

రాంచీలో 3 సెంచరీలు: రాంచీ స్టేడియంలో కోహ్లీకి ఇది మూడో సెంచరీ. ఈ మైదానంలో ఆడిన 5 ఇన్నింగ్స్‌లలో 3 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీతో కోహ్లీ ఏకంగా 173 సగటు, 110 స్ట్రైక్ రేట్‌తో 519 పరుగులు చేశాడు.

మూడు వేదికల్లో 3 సెంచరీలు: భారత్‌లో మూడు వేర్వేరు వేదికలలో (విశాఖపట్నం, పూణే, రాంచీ) 3 సెంచరీలు సాధించిన మొట్టమొదటి భారతీయ బ్యాటర్‌గా కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇంతకు ముందు సచిన్ టెండూల్కర్ కేవలం వడోదరలో మాత్రమే ఈ ఫీట్‌ను సాధించాడు.

సౌతాఫ్రికా పై రికార్డు: సౌతాఫ్రికా పై అత్యధిక సెంచరీలు (6) చేసిన భారతీయ ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. దీని ద్వారా డేవిడ్ వార్నర్, సచిన్ టెండూల్కర్ (5 సెంచరీలు) రికార్డును కోహ్లీ అధిగమించాడు.

చరిత్రలో 7000వ సెంచరీ: అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో నమోదైన 7000వ సెంచరీ ఇదే కావడం మరో విశేషం.

స్వదేశంలో 50౦ స్కోర్లు: భారత గడ్డపై వన్డేల్లో 59వ సారి 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోరు చేసి, స్వదేశంలో అత్యధిక 50౦ స్కోర్ల రికార్డును కోహ్లీ సచిన్ టెండూల్కర్ (58) నుంచి సొంతం చేసుకున్నాడు.

నెం.1 భాగస్వామ్యం: ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మతో కలిసి సాధించిన సెంచరీ భాగస్వామ్యం, వన్డే క్రికెట్‌లో కోహ్లీ-రోహిత్ జోడీ సగటును 58 కంటే ఎక్కువకు పెంచింది. ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ వన్డే పార్టనర్ షిప్ యావరేజ్.





## కోహ్లీ రోహిత్‌ల మ్యాజిక్..

భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు వన్డేల సిరీస్‌లో మొదటి మ్యాచ్ జార?ండ్‌లోని రాంచీలో జరిగింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సౌతాఫ్రికా కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ ముందుగా బౌలింగ్ ఎంచుకోవడంతో, టీమిండియా మొదట బ్యాటింగ్‌కు దిగింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో (135 పరుగులు), కెప్టెన్ కేఎల్ రాహుల్, రోహిత్ శర్మల హాఫ్ సెంచరీలు తోడవడంతో, భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 349 పరుగుల భారీ లక్ష్యాన్ని సౌతాఫ్రికా ముందు ఉంచింది.భారత జట్టు బ్యాటింగ్ ఆరంభంలో యశస్వి జైస్వాల్ (18) త్వరగా ఔట్ అయినప్పటికీ ఆ తర్వాత వచ్చిన సీనియర్ ఆటగాళ్లు జట్టు ఇన్నింగ్స్‌ను పటిష్టం చేశారు. ఓపెనర్ రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తూ వరుసగా మూడో హాఫ్ సెంచరీని (51 బంతుల్లో 57 పరుగులు) పూర్తి చేశాడు. మార్కో యాన్సెన్ బౌలింగ్‌లో ఔట్ అవ్వడానికి ముందు.. రోహిత్, విరాట్ కోహ్లీతో కలిసి జట్టుకు బలమైన పునాది వేశాడు.

రన్ మెషీన్ విరాట్ కోహ్లీ సెంచరీతో చెలరేగిపోయాడు. 102 బంతుల్లో 52వ వన్డే సెంచరీ పూర్తి చేసుకున్న కోహ్లీ, తన ఇన్నింగ్స్‌ను 120 బంతుల్లో 135 పరుగుల వద్ద ముగించాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్స్‌లు ఉన్నాయి. ఈ సిరీస్‌కు ముందు కోహ్లీ వన్డే ఫార్మాట్‌లో 52 సెంచరీలతో సచిన్ రికార్డును బద్దలు కొట్టిన సంగతి తెలిసిందే.కోహ్లీ ఇన్నింగ్స్‌కు కెప్టెన్ కేఎల్ రాహుల్ అద్భుతమైన సహకారం అందించాడు. కేఎల్ రాహుల్ 56 బంతుల్లో 60 పరుగులు చేసి, కెప్టెన్‌గా తన చివరి ఐదు ఇన్నింగ్స్‌లలో నాలుగో హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. కోహ్లీ, రోహిత్ శర్మ మధ్య 100 పరుగుల భాగస్వామ్యం, ఆ తర్వాత కోహ్లీ, కేఎల్ రాహుల్ మధ్య వచ్చిన భాగస్వామ్యాలు భారత జట్టు భారీ స్కోరుకు కారణమయ్యాయి.

యశస్వి జైస్వాల్ (18), రుతురాజ్ గైక్వాడ్ (8), వాషింగ్టన్ సుందర్ (13) తక్కువ స్కోర్లకే ఔటైనా, చివర్లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 20 బంతుల్లో 32 పరుగులు చేసి, స్కోరు 349కి చేర్చడంలో తోడ్పడ్డాడు. సౌతాఫ్రికా బౌలర్లు చివరి ఓవర్లలో కోలుకొని భారత జట్టును కట్టడి చేయగలిగారు. సౌతాఫ్రికా తరఫున నాంద్రే బర్గర్, కార్బిన్ బాష్, మార్కో యాన్సెన్, ఓట్నీల్ బార్ట్‌మాన్ తలో 2 వికెట్లు పడగొట్టారు. భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేయడంతో, సౌతాఫ్రికా జట్టు విజయానికి 350 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించాల్సి ఉంది.





Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com